# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం18 ఫిబ్రవరి2025

Digital Edition


## కుంభమేళా పొడిగింపు..




ప్రజా గొంతుక డెస్క్ మహాకుంభమేళా కొత్త రికార్డులను నెలకొల్పుతోంది. అంచనాలకు మించి భక్త జనం కుంభమేళాకు తరలి వస్తోంది. 40 కోట్ల మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేసారుప్రపంచం లోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. జన వరి 13వ తేదీన ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి వరకూ కొనసాగనుంది. దా దాపు 45 రోజులపాటూ జరిగిన ఈ కుంభమేళా ప్రపంచంలోనే అతి పెద్ద సంగమంగా నిలిచింది.ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ మేళా ఈ నెల 26తో ముగియాల్సి ఉండగా.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరో రెండు రోజులు పొడిగించే అవకాశం ఉందంటూ ప్రచారం మొదలైంది. అయితే, ప్రభుత్వం మాత్రం పొడిగింపు ఆలోచన లేదని తేల్చి చెబుతోంది. ముందుగా నిర్ణయించి న ప్రకారమే ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి రోజునే కుంభమేళా ముగుస్తుందని అధికారులు స్పష్టం చేసారు. ఇక.. ఈ రోజు తెలుగు రాష్ట్రాలకు పలువురు ప్రముఖులు ప్రయాగ్ రాజ్ చేరుకు న్నారు. పుణ్య స్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగింపు సమయం సమీపిస్తుండటంతో భక్తుల రద్దీకి అనుగుణంగా తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే, ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

## కొత్త రేషన్‌కార్డుల జారీ ఆపొద్దు



ప్రజా గొంతుక డెస్క్ కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఆలస్యం చేయకుండా కార్డులను వెంటనే జారీ చేయాలని నిర్ణయించింది.మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం అధికారులను ఆదేశాలు జారీ చేశారు.సోమవారం తెలంగాణ కొత్త రేషన్ కార్డులకుసంబంధించి పలు డిజైన్లను సీఎం రేవంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా.. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారాయన. అయితే.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్అమలు ఉంది. అందుకే కార్డుల జారీ నిలిచిపోయింది. అయితే.. కోడ్ అమలు లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారాయన. అలాగే..అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని సీఎం రేవంత్ మరోసారి అధికారులకు స్పష్టం చేశారు. ఇక ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు.. మళ్లీ మళ్లీ దరఖాస్తులుచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా అవగాహన కల్పించాలని సూచించారాయన.




## ఢిల్లీలో భూకంపం

ప్రజా గొంతుక డెస్క్ సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో తీవ్ర భూకంపం సంభవించింది. ఈ భూకంపం కొన్ని సెకన్ల పాటు వచ్చినప్పటికి చాలా బలంగా ఉంది.మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.గాఢ నిద్రలో నిద్రపోతున్న ప్రజలు కూడా భయంతో ఇళ్లలోంచి బయటకు పరుగులు తీయడం మొదలుపెట్టారు.దేశ రాజధాని ఢిల్లీలో ఈరోజు భూకంపం సంభవించింది. అయితే ఈ భూకంపంలో ఎటువంటి నష్టం జరిగినట్లు ఇప్పటివరకు ఎటువంటి వార్తలు రాలేదు. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్ సహా వివిధ ప్రాంతాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ఉదయం 5:30 గంటలకు ఈ భూకంపం సంభవించింది.

## మహా కుంభమేళాలో నారా లోకేష్...

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి నారా లోకేష్ కుటుంబ సమేతంగా ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లారు. ఈ సందర్భంగా ఇవాళ తెల్లవారుజామున నారా భార్య బ్రాహ్మణి కుమారుడు దేవాన్ష్‌తో కలిసి త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం చేశారు.ఓ పడవలో నదుల సంగమం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆ తర్వాత వారణాసి కాలభైరవ ఆలయాన్ని సందర్శించారు. ఈ మేరకు ప్రయాగ్‌రాజ్ వద్ద తీసుకున్నసెల్ఫీని ట్వీట్ చేసి నిజంగా ఆశీర్వదించబడ్డాం అని లోకేశ్ సెల్ఫీని ట్వీట్ చేశారు.



## జనసంద్రమైన పెద్దగట్టు జాతర..

ప్రజా గొంతుక డెస్క్ గొల్ల(పెద్ద) గట్టు జాతరగా ప్రసిద్ధికెక్కిన లింగమంతుల స్వామి జాతర ప్రారంభమైంది. యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతర ఆదివారం అర్థ రాత్రి కేసరం నుంచి పెద్దగట్టు దేవరపెట్టే రాకతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరగనున్న జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు.దీంతో జాతర జనసంద్రమైంది..



## ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ).. ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. తమ చెందిన బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీలో రాయితీ ఇస్తామని ప్రకటించింది.ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారికి 10 శాతం రాయితీ ఇస్తామని టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదని.. బెంగళూరు- హైదరాబాద్ మార్గంలో మాత్రమేనని క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. బెంగళూరు మార్గంలో నడిచే అన్ని సర్వీసుల్లోనూ.. ఈ రాయితీని అమలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్క టికెట్‌పై రూ. 100 నుంచి రూ.160 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులకు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు.




## శబరిమలలో కొత్త దర్శన విధానం

ప్రజా గొంతుక డెస్క్ శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ శుభవార్త చెప్పింది. శబరిమలలో ఈ ఏడాది మార్చి 14, 2025 నుంచి కొత్త దర్శన విధానం అమల్లోకి రానుంది.ఇకపై శబరిమలలో18 మెట్లు ఎక్కగానే భక్తులకు స్వామి వారి నిజ దర్శనం ప్రాప్తించేలా కొత్త విధానాన్ని ఆలయ అధికారులు రూపొందించారు. అయ్యప్ప స్వామి భక్తులు 18 మెట్లు ఎక్కగానే నేరుగా సన్నిధానంలోకి అనుమతించేలా నిబంధనలను మార్చారు. ఇప్పటివరకూ 18 మెట్లు ఎక్కగానే సన్నిధానంలోకి వెళ్లేందుకు భక్తులను ఎడమవైపునకు మళ్లించేవారు. అక్కడి నుంచి 500 మీటర్ల దూరం ఉండే ఫ్లై ఓవర్ మీదుగా సన్నిధానం చేరుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ వంతెనను తొలగించాలని ట్రావెన్ కోర్ అధికారులు నిర్ణయించారు. ఈ కారణంగా.. 18 మెట్లు ఎక్కగానే అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కలుగుతుంది.



# ఘనంగా తెలంగాణ జాతిపిత,తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

హరితవనాల సృష్టికర్త,ఆకుపచ్చని తెలంగాణ రూపకర్త-బంగారు తెలంగాణ నిర్మాత,భావితరాల భరోసా-ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలిబిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వద్ద తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమంతా నీటితో నింపి ప్రజల గుండెల్లో పోనిగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి అని ఆయన కోరారు.అనంతరం గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటడం నాటారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి వి ఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పొట్ట మదు,గాజుల రాజేష్,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,జనీబాబా,మకాం చంద్రమౌళి, నల్లాగసు సత్యనారాయణ,ఇలియస్ పటేల్, మాజీ ఎంపీటీసీ సైదులు, బాబా,సత్తార్, నజీర్, జమీర్ బాబా,చాట్ల రాములు, గండూరి లక్ష్మణ్,జానీ, పగిడిమర్రి సతీష్, గుండాల వెంకట్, కొర్ర రాజేష్,పిటర్,లింగం, వినోద్, ఉమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.





# నేడు.హలో ఆర్ఎంపి.చలో హైదరాబాద్ .

గట్టు సుధాకర్. భువనగిరి ఫిబ్రవరి 17 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం.విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు మునుగోడు నియోజకవర్గం లోని వివిధ మండలాల పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభవం గల వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వ పరంగా గుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13,000 మంది ఆర్ఎంపీలు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని,మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. హలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

-ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,దేవరకొండ మున్సిపాలిటీ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ వీరమోని అంజి గౌడ్దేవరకొండ పట్టణంలోని 18 వ వార్డులో తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా దేవరకొండ మున్సిపాలిటీ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ వీరమోని అంజి గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమంతా నీటితో నింపి ప్రజల గుండెల్లో పోనిగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, మహేష్ గౌడ్,పొట్ట మధు, మకాం చంద్రమౌళి, గండురి లక్ష్మణ్, పాషా, రంజాన్,ఖాజా, ఇస్తురి,రాములు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లో కూడా తోడుంటామని నిరూపించారు రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ అతని తో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా మృతునికి కుటుంబానికి 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఆదర్శంగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు ఆర్మూరు రవి మట్టిమల్ల శ్రీనివాస్ తిరుమల నరేష్ రాజశేఖర్ కంటే నవీన్ వేములవాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నారావుపేట మండలంలోని పలు వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 17 ఫిబ్రవరి 2025.

1) పాపయ్యపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ మండల వీరాస్వామి - పద్మ గార్ల ఏకైక పుత్రిక ప్రసన్న లక్ష్మి - రాజ్ కుమార్ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు....

2) పాపయ్యపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు.గౌడ సంఘం కుల పెద్ద మనిషి మేడి ప్రభాకర్ - శార్వరి గార్ల ప్రథమ పుత్రుడు శ్రావణ్ కుమార్ గౌడ్ - శృతి గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు....ఈ కార్యక్రమంలో:- బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటిసి, మాజీ సర్పంచ్లు,క్లస్టర్ బాధ్యులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...





# కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన చెన్నారావుపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 17 ఫిబ్రవరి 2025.




బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో : బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న .మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్ ,క్లస్టర్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య.మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫీ ,మండల కో ఆప్షన్ మెంబర్ గఫారు ,మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,అనుముల కుమారస్వామి,మురహరి రవి,నమిడ్ల సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య.జున్నుతుల మహేందర్ రెడ్డి, జయరాం,కుసుమ నరేందర్.నర్మెట్ట సాంబయ్య.సాదు నర్సింగరావు.మునుకుల సాంబయ్య. మూడు రమేష్.బోడ మురళి నాయక్. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది..

# గ్రామాల,పట్టణాల అభివృద్ధితోనే దేశ పురోగతి ఎంపీ డీకే అరుణ

షాద్‌నగర్ మున్సిపల్ 10వ వార్డులో రూ.27.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
ప్రజా గొంతుక / షాద్‌నగర్



అమృత్ 2.0 అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, షాద్‌నగర్ మున్సిపల్ 10వ వార్డులో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.27.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎంపీ శ్రీమతి డీకే అరుణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రధాన అభివృద్ధి పనులు..మౌలిక సదుపాయాల అభివృద్ధి,ప్రధాన రహదారుల విస్తరణ,మరమ్మతులు,మురుగు నీటి కాల్వల నిర్మాణం, తాగునీటి సరఫరా వ్యవస్థ అభివృద్ధిఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ,"గ్రామాల, పట్టణాల అభివృద్ధితోనే దేశం పురోగమిస్తుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయడానికి కృషి చేస్తాము" అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేష్,స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు, బీజేపీ కార్యకర్తలు, ప్రజలు,ఈ అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని బీజేపీ నేతలు తెలిపారు.

# రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్

జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 17)



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన కేసీఆర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని వారు ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని అన్నారు కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు మళ్లీ రాబోయే రోజుల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి (రాయికల్ టౌన్)







జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోసోమవారం రోజున మండల %ు% పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,బి.ఆర్.యస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాయికల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కెసిఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలి అని అలాగే కెసిఆర్ పాలన లో తెలంగాణ సుబిక్షంగా పాడి పంటల తో అన్నివర్గాల ప్రజలు సంతోషం తో జీవించాలంటే మళ్లీ సారె రావాలని ప్రార్తించడం జరిగింది గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం, తర్వాత సివిల్ హాస్పిటల్ వెళ్లి రోగులకు పండ్లు మరియు బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ కుమార్, మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ %ూవీజ% చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ ,మండల%ు% పట్టణ ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు,మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సాయి కుమార్,మండల సమన్వయ సమితి సభ్యులు కొల్లూరి వేణు,కంటే గంగారం,మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,యూత్ విభాగం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎస్సీ విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను,నాయకులు పెంద్రం శ్రీనివాస్ ,బాబా, సొహైల్,రమాపతి రావు, సంతోష్ రావు,బాబ్లు, శ్రీనువాస్ రావు,వెంకటేష్ నాయక్ ,సత్యం గౌడ్, శివనీతి గంగారేడ్డి ,ప్రతాప్ రెడ్డి, రొట్టే శ్రీను, లక్ష్మీ , రాజేందర్, మోహిద్, ముదం శ్రీను, వేణు, రేంద్ల రాజం,కిరణ్ , గంగారెడ్డి, తిరుపతిరెడ్డి,లక్ష్మణ్,అంబాల రాంరెడ్డి,బేతి లక్ష్మారెడ్డి, చందు,కడ్లపెల్లి శేఖర్,నరేష్, సంజీవ్,రాంచంద్రం,మహేష్ , వినోద్,అజ్జు,మోహన్ నాయక్ ,గంగాధర్ నాయక్,ఆశలు,గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

## ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

చాపల బండ గ్రామానికి చెందిన కీ"శే"ల్యాదల్ల సుమలత కుటుంబాన్ని పరామర్శించి,వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అజ్మీర దంజ్యా నాయక్ ,నర్సంపేట బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, క్లస్టర్ ఇంచార్జ్ ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి .. గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లాటి ప్రభు నాయకులు రాగం కట్టయ్య,ఆరె కరుణాకర్ రెడ్డి,బొగ్గుల దేవేందర్,బోనగిరి రాజు,ఇటికాల రాజేశ్వరరావు.,యాదగిరి,మంద అజయ్,భూక్య గోపి ,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నూరేళ్లు వర్ధిల్లాలి

**మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ పైలాన్ పార్కులో జన్మదిన వేడుకలు**

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లు పంపిణీ ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్**





తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)జన్మదినాన్ని పురస్కరించుకుని మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గల పైలాన్ పార్కులో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ ప్రత్యేక సందర్భానికి ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి, కేసీఆర్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో శతాయుష్షు పొంది మరెన్నో గొప్ప ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చౌటుప్పల్ ప్రాంతాన్ని రూ.570 కోట్లతో అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తిచేశామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు కేసీఆర్ ప్రభుత్వం విస్తృతమైన సంస్కరణలు చేపట్టి, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందజేసిన ఘనత తమదేనని వెల్లడించారు. ఈ మహత్తర యోజనకు గుర్తుగా పైలాన్ పార్కును ఏర్పాటు చేశామని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలకు నూతన ఆశలు, ఆకాంక్షలు నెరవేరేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలు ప్రాంతీయ ప్రజల సహకారంతో ఉత్సాహభరితంగా సాగాయి.కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ1. అభివృద్ధికి అంకితభావంమునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు తమ పాలనలో రూ. 570 కోట్లను కేటాయించి, రోడ్లు, డ్రైనేజ్, పారిశుద్ధ్య, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో అనేక సంస్కరణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మునుగోడు అభివృద్ధికి తాను చేసిన కృషిని ప్రస్తావిస్తూ, ఇది కేసీఆర్ గారి ప్రేరణతోనే సాధ్యమైందని తెలిపారు.2 జలకళ నింపిన మిషన్ భగీరథగతంలో ఫ్లోరైడ్ మాయదాటని మునుగోడు ప్రజల కష్టాలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందజేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రజలకు అందించామన్నారు. పైలాన్ పార్కును ఈ గొప్ప ప్రాజెక్టుకు చిహ్నంగా ఏర్పాటు చేయడం దీనికి నిదర్శనం.3.ప్రజా సంక్షేమానికి మార్గదర్శకుడుకేసీఆర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాక, సమాజ సేవకుడిగా ప్రజా సంక్షేమాన్ని తన ధ్యేయంగా తీసుకుని అనేక పథకాలను అమలు చేశారని ప్రసంగంలో స్పష్టం చేశారు. పింఛన్లు, కల్యాణ లక్ష్మి, రైస్ కార్డు, రైతు బంధు వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు.4 వైఖరి విప్లవాన్ని నడిపిన నేతతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ నేతృత్వమే ప్రధాన బలం. ఉద్యమ సమయాల్లో చూపిన తెగువ,త్యాగం, ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే ధృఢతను ప్రశంసిస్తూ,కేసీఆర్ నాయకత్వం అభివృద్ధి, సమగ్ర సంక్షేమానికి మార్గదర్శిగా నిలిచిందని ప్రభాకర్ రెడ్డి అన్నారు.5 శతాయుష్మాన్ భవ!కేసీఆర్ మరిన్ని సంవత్సరాలు ప్రజా జీవితంలో కొనసాగి, ఇంకా గొప్ప సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన ఆశయాలు సాఫల్యం చెందాలని, రాష్ట్రం మరింత ముందుకు సాగాలని కోరుతూ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.తెలంగాణ పరిరక్షకుడికి శత కోటి అభినందనలు!ఈ కార్యక్రమంలో బారాసా మండల అధ్యక్షులు శ్రీ గిర్కటి నిరంజన్ గౌడ్,సింగల్ విండో చైర్మన్ శ్రీ చింతల దామోదర రెడ్డి గారు, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి గారు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బారాసా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టేకులగూడెం 64 వ డివిజన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ /నియోజక వర్గ ప్రతినిధి ప్రసాద్:



బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 72 వ జన్మదిన వేడుకలను కాజీపేట మండలం టేకులగూడెం గ్రామం 64 వ డివిజన్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జై కేసీఆర్ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కెసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారని అన్నారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నామని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకొని ఆయనకు పుట్టినరోజు గిఫ్ట్ గా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలు రాజేష్ సీనియర్ నాయకులు పోలపల్లి రామ్మూర్తి ప్రవీణ్ వీరాచారి రమేష్ శివ సమ్మయ్య ఆరిఫ్ బిఆర్ఎస్ కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జనతా నేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించిన బండి గోపాల్ యాదవ్ యువ సేన
ప్రజా గొంతుక్ / తెలంగాణ



తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవ పోరాటానికి శ్రీకారం చుట్టి, స్వయంగా రాష్ట్ర నిర్మాణాన్ని నడిపించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.తెలంగాణ సాధనలో ఆయన పోషించిన పాత్ర, పరిపాలనలో తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాలు, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెను ఎదిరించిన ధైర్యసాహసాలు అపూర్వం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన కేసీఆర్ నాయకత్వం, తెలంగాణ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.బండి గోపాల్ యాదవ్ యువసేన తరపున కేసీఆర్ కి జన్మదినశుభాకాంక్షలు,తెలియజేస్తున్నాం.మీరు ఆరోగ్యంగా ఉండి, తెలంగాణ ప్రజలకు ఇంకా సేవలందించాలి" %-% ఇదే మా మనసారా ఆకాంక్ష.

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రావి మొక్క నాటిన వన ప్రేమికుడు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నెక్కొండ లోని చెరువు మత్తడి వద్ద రావి, మర్రి, నేరేడు మొక్కలు నాటారు గతంలో కూడా వారి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి నాటడమే కాకుండా చెట్లు ఎదగడం కొరకు సంరక్షణ చేస్తూ నీటితోపాటు చెట్లకు చుట్టూ కంచెను వేసి సంరక్షణ చేస్తున్న మన మండలంలోని పక్క గ్రామమైన గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు కొన్ని వేల మొక్కలు నాటి ఈరోజు వృక్షాలకు మూలకారకులైనటువంటి మన అందరి మధ్యలో నిత్యం తిరుగుతూ ఈ రోజుల్లో మనుషులకే ఏదైనా జరిగితే మనకేంటి అని చూసి చూడకుండా పోయే రోజులు అలాంటిది కొన్ని సంవత్సరాల నుండి వేల మొక్కలు నాటి వాటికి సంరక్షణ చేస్తూ వృక్షాలుగా పెంచుతూ మానవాళి మనుగడకు కాలుష్య నివారణకు మంచి వాతావరణాన్ని ప్రజలకు అందించడం కొరకు తన వంతు నిత్యం కృషి చేస్తున్న మన గ్రీన్ ఇండియా అవార్డు గ్రహీత నలగొండ సమ్మయ్య గారిని మనమంతా కృతజ్ఞతలు చెప్పాలి అలాంటివారికి అండదండగా ఉండి ప్రోత్సహించాలి మనసున్న వారు పెద్దవారు అలాంటి వారిని చేదోడు వాదోడుగా ఉండాలని మనమంతా కోరుకుందాం

# గుర్రంపోడులో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



అనితర సాధ్యుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గొప్ప నాయకుడు తెలంగాణ జాతిపిత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. సోమవారం కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేసి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందజేసి దేశానికి దిక్సూచిగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనిచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 14ఏళ్ళు పోరాటం చేసి సావు అంచులకు వెళ్లి సాధించు కున్న తెలంగాణను గత పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణగాతీర్చిదిద్దాడనీ అన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కుడి భుజంగా ఉన్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే సూర్యా పేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి మనందరికీ అండగా ఉన్నారని ఆయన మార్గదర్శనంలో మనమంతా ముందుకు సాగుదాం అన్నారు. ప్రజల దీవెనలే కెసిఆర్ కు శ్రీరామరక్ష అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయు రారోగ్యా లతో పది కాలాల పాటు చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోలే రాములమ్మ రామచంద్రం, మారం గోపాల్ రెడ్డి, వాడపల్లి రంగమ్మ చంద్రమౌళి, కన్నెబోయిన అంజయ్య,మాజీ ఎంపీటీసీ నల్ల మంగమ్మ శ్రీరాములు,నాయకులు వెల్దండ వెంకట్ రెడ్డి, ఐతగొని కృష్ణ గౌడ్, కూనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, మేకల నాగిరెడ్డి, పాశం వేణుగోపాల్ రెడ్డి, షేక్ ఇస్మాయిల్, మోపురి మురళి చారి, మేకల రఘుపతి రెడ్డి, రామగిరి అనిల్ రావు, జయపాల్ రెడ్డి, షేక్ అమీర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లిన ఇంట్లో చోరీ

కుంభమేళాకు వెళ్లిన ఇల్లు గుల్ల కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్
ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండలం లోని జగన్నాథపురం ప్రధాన సెంటర్లోని జయవరపు నరేష్ వరలక్ష్మి దుకాణంలో చోరీ జరిగినట్లు సమాచారం.సదరు వ్యాపారులు ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లిన క్రమంలో ఆ ఇంట్లో దొంగతనం జరిగినట్లు తెలిసింది.ఆగంతకులు ఇంటి వెనుక తలుపు గొళ్లెం పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి,బంగారంతోపాటు విలువైన వస్తువులు చోరీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. చోరీ విషయాన్ని గమనించిన బాధిత కుటుంబీకులు స్థానికుల సహాయం తో ప్రయాగ్ రాజ్ నుండి పోలీసులకు సమా చారం ఇవ్వగా వారు విచారణ చేపట్టారు.ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ను వివరణ కోరగా విచారణ చేపట్టామని తెలిపారు.దీనిపై బాధితుడు నరేష్ ను వివరణ కోరగా చోరీ జరిగింది నిజమే అని మేము ప్రయాగ్ రాజ్ నుండి వచ్చాక ఏమేమి దొంగతనం జరిగింది,వాటి విలువ ఎంత ఉంటుంది అనే విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రస్తుతం ఇంటికి కాపలాగా తన అత్త మామలు ఉన్నట్టు వెల్లడించారు.

# గద్వాల జిల్లాలో నూతన మండలాలు ఏర్పాటు చేయాలి .....




**గదాల: జిల్లా కేంద్ర**
లో గద్వాల అఖిల పక్ష కమిట ఆధ్వర్యంలో జిల్లాలో పలు గ్రామాలను నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలనీ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం నిరసన చేశారు. ప్రతి మండలం 50 వేలకు పైగా జనాభా కలిగి వున్న మండలాలలో మరో 5 మండలాలు ఏర్పడాల్సి వుందనీ ముఖ్యంగా పూడూరు, ఉప్పేరు, మాచర్ల-బల్గెర, బిజ్వారం, ఎల్కూరు, ఆలూరు, నందిన్నే, మిట్టదొడ్డి, గ్రామాలకు, మండలాలకు కావల్సిన అర్హత సదుపాయాలు లేవన్నారు.జనాలు చుట్టు పరిసర గ్రామాలు అందుబాటులో వున్నాయనీ ప్రజల వద్దకు పాలన కోసం, పరిపాలన సౌలభ్యం కోసం, అభివృద్ది కోసం, పెద్ద గ్రామాల అభివృద్ది అన్నిప్రాంతాల అభివృద్దికోసం నూతన మండ లాలు తప్పక ఏర్పాటు చేయాలనీ అలంపూర్ నియోజకవర్గంలో రెండు మండలాలను ఏర్పాటు చేయాలని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి కలెక్టర్ కు అఖిల పక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు..

# ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మాస్ లైన్ నుండి నూ డెమోక్రసీ లో నేడు చేరడం జరిగింది.



సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ గద్వాల్ జిల్లా నాయకులు జమిచెడు కార్తీక్ గారి నాయకత్వాన

సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కండువా వేయడం జరిగింది బడుగు బలహీన వర్గాల వర్గాల కోసం కార్మిక కర్షక పేద మనితరగతి వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు అలాగే నాయకులు క్రమశిక్షణతో ఉండాలని అన్నారు నేడు తిరిగి %ూణూఖ% లో చేరడమైనది మా మాతృ సంస్థ అయినటువంటి %ూణూఖ% లో కొనసాగాలని మా గద్వాల జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నిర్ణయించుకోవడం జరిగింది నూతన ప్రజాస్వామిక పోరాటాలు బలపరచాలని విద్యార్థి సమస్యల పైన బలమైన పోరాటం కొరకు మాతృ %ూణూఖ% లో ఆహ్వానించడం జరిగింది చేరిన వాళ్లు 1) హరీష్ %ూణూఖ% జిల్లా అధ్యక్షుడు 2) శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి 3) చందు జిల్లా ఉపాధ్యక్షుడు 4) రవితేజ జిల్లా సహాయ కార్యదర్శి5) రంజిత్ జిల్లా కోశాధికారి తో మరియుజిల్లా కమిటీ సభ్యులు చేరడమైనది



# శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేకం

పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్
ప్రజా గొంతుక /రాజేంద్ర నగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని కిస్మాత్‌పూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్,పాల్గొని శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రస్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పూజారులు, భక్తులు వేణుగోపాల్ కి పూర్ణకుంభంతో సత్కారం అందజేశారు.ఈ మహోత్సవంలో బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శాంతి, సుభిక్షత, భక్తి మార్గంలో సమాజం పురోగమించాలని వేణుగోపాల్,ఆకాంక్షించారు.





## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విజ్ డమ్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ఆదివారం జరిగిన స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ లో స్పార్కింగ్ విభాగంలో పట్టణానికి చెందిన విస్డమ్ హై స్కూల్ విద్యార్థులు పడకంటి జాహ్నవి, కండ్లపల్లి శశాంక్, కండ్లపల్లి సుశాంత్ లు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వీరితోపాటు దినేష్ సాహిత్య గోల్డ్ మెడల్ లాస్య ప్రియ సిల్వర్ మెడలో సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ ప్రవీణ్ లు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు.



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ కొయ్యడి మహిపాల్ తలారి రాజేష్ మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు జక్కుల సాగర్ మరియు బోదసు జలపతి ఇద్దం సుధీర్ రెడ్డి జకీలేటి హరీష్ రావు రాజేశ్వరరావు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు....

## తండ్రి జ్ఞాపకార్థంగా పాపయ్య పేట పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ చేసిన గాదెగోని రాజు.

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 17 ఫిబ్రవరి 2025.



గాదెగొని రాజు , తన తండ్రి గారైన గాదెగోని సదయ్య జ్ఞాపకార్థం చెన్నారావుపేట మండలంలో, పాపయ్యపేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి నరసింహారెడ్డి విద్యార్థులకు వాళ్ళ తండ్రిగారు పేరుమీద ప్లేట్లు ఉచితంగా ఇవ్వడం , సమాజ సేవలో పాల్గొనడం సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుకుమారస్వామి, శాంతా మేరీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## -నేడు ఇందిరా పార్కు వద్ద ఆర్.ఎం.పి పి.ఎం.పి ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

- సీనియర్ గ్రామీణ వైద్యులు సింగని వీరస్వామి ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో నిర్వహించే ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కు చెందిన సీనియర్ గ్రామీణ వైద్యులు సింగని వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోని గ్రామీణ వైద్యులపై టీజీఎంసి, ఎన్ఎంసి, ఐఎంసి డాక్టర్ల ఆధ్వర్యంలో దాడులు, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. తరతరాల నుంచి గ్రామీణ వైద్యులుగా వైద్యం (ప్రాథమిక కేంద్రం) చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ చాలీచాలని డబ్బులతో పేద ప్రజలకు సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల కష్టాన్ని, మనోవేదనని గుర్తించిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 428, 429 జీవోల ద్వారా (పారామెడికల్) ఆర్ఎంపి, పిఎంపి లకి శిక్షణ అవసరమని గుర్తించారని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశలో ఆర్ఎంపి, పి.ఎం.పి లు అవసరమని డాక్టర్ గా ఆయన గుర్తించారని గుర్తు చేశారు. 01/10/2009 నుండి 01/04/2012 వరకు ప్రభుత్వ డాక్టర్ల ఆధ్వర్యంలో డాక్టర్లచే వెయ్యి గంటల ట్రైనింగ్ ఇప్పించి 104,108 లో సేవలను ఉపయోగించుకుందని పేర్కొన్నారు. సీఎం ప్రమాదవశాత్తు మరణించడంతో సర్టిఫికెట్స్ ఇవ్వడం ఆగిపోయాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపి, పిఎంపిలకు సర్టిఫికెట్లు ఇచ్చి ప్రాథమిక కేంద్రాలు నడుపుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆలోచించి ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వ డాక్టర్ల ద్వారా శిక్షణ ఇచ్చి ఆదుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా ఆవేదన తెలపడం కోసమే ఆర్ఎంపి, పిఎంపిల ఉమ్మడి ఆత్మగౌరవ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా ఆర్ఎంపి, పిఎంపిల ఆత్మగౌరవ మహాసభ జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునర్ ఆలోచనతో ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు న్యాయం చేయవలసిందిగా ఆర్ఎంపి, పిఎంపిల కుటుంబాన్ని ఆదుకోవలసిన బాధ్యత పై ప్రభుత్వం ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.



## యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ మాజీ ఎంపీపీ నల్లగాసు జానీ యాదవ్ కుమారుడు, దేవరకొండ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్, చింతపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆవుల రమేష్ . తదితరులు పాల్గొన్నారు

## మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా - కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నుండి వచ్చిన పలు డివిజన్ల ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజా సంక్షేమ ప్రభుత్వం అన్నారు.ప్రజలను కంటికి రెప్పలా చూసుకునే ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేద కుటుంబాలకి ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు పెద్దదిక్కు కోల్పోవడంతో రాయికల్ పట్టణా శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ సేవాసమితి భవాని దీక్షా సభ్యుడు కావడం తో భవాని మాల సభ్యులు మరియు కమిటీ సభ్యులతరపున 31600/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోపువారు మధు, శ్రీరాముల సాయి , ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్, సేవాసమితి సభ్యులు మ్యాకల భాను, బూర్ల గోపి, అనుమల్ల సాయి , బొమ్మకంటి నవీన్ , సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం రోజున గంగారాం కుటుంబ సభ్యులకు గ్రామ యువకులు, పవర్ హాండ్స్ యూత్, ప్రవాసీలు, కులస్తులు కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. అందరు కలిసి చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.30,000/- ముప్పది వేల రూపాయలు మృతుని కుటుంబానికి నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడెపు సురేష్, పాత్రికేయులు తిరుమల శంకర్, మారంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## అమరవాదిపై గర్జించిన సూర్యాపేట యువ నేత మీలా వంశీ

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 17) సూర్యాపేట:



హైదరాబాదులోని శ్రీ వాసవి సేవా కేంద్రం లక్డీకాపుల్ లో జరిగిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్యవైశ్య అధ్యక్ష పోటీకి మిడిదుడ్డి శ్యాంసుందర్ నామినేషన్ అనంతరం ఏర్పాటు చేసిన సభలో సూర్యాపేట కు చెందిన జిల్లా యువ నాయకుడు మీలా వంశీ సంఘీభావం తెలిపి అమరవాది పై తన ఉపన్యాసం లో విరుచుకు పడడం తో పాటు మార్పు కావాలి అమరవాది పోవాలి అనే నినాదం ఇవ్వడం తో రాష్ట్ర నలుమూలలు 33 జిల్లాల నుండి వచ్చిన ఆర్య వైశ్య ప్రముఖులు చప్పట్లతో సభ ప్రాంగణం మారు మ్రోగింది. అమరవాది చేస్తున్న ఓంటెత్తూ పోకడ ల పై దుయ్య పట్టడం తో అంత పెద్ద సభలో ఉపన్యాసమిస్తున్న ది ఎవరా అని ఆరా తీశారు .ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం గర్జించిన యువ నాయకుడు మీలా వంశీ కి పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకే నూతన బస్సు సౌకర్యం కల్పించాం

-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని సికింద్రాబాద్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు (230డి) ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసించే నిరుపేదలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే డిపోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గతంలోనే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, తాజాగా నేడు దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద నుంచి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు కేసీఆర్...

జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి  మెదక్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మించిన కారణ జన్ముడు కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2001 లో చావు నోట్లో తల పెట్టి ఓటరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏళ్ళ పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే అకుంటిత దీక్షతో పాలన అందించారన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పాలన పై విసుగెత్తారని అన్నారు. మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని, ప్రజారంజక పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవంతో పాటు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, అకిరెడ్డి కృష్ణా రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, విశ్వం, అంజా గౌడ్, కిష్టయ్య, లింగా రెడ్డి, శ్రీనివాస్, జయ రాజు, సాప సాయులు, జుబెర్ తో పాటు పలువురు నేతలు,ఎండీ హుస్సేన్,నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 85 వేల రూపాయల విలువ గల సాకోట్లు సోమ సూత్రం విరాళంగా అందిస్తున్న కొల్లూరు నర్సింలు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 17



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం గా 85000 రూపాయల విలువగల సాకోట్లు సోమ సూత్రం విరాళంగా అందిస్తున్న కొల్లూరు నర్సింలు ముదిరాజ్ ఆయనకు కమిటీ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లి అడుగుజాడల్లో నడవాలని ఎల్లప్పుడు అందరికీ తల్లి ఆశీస్సులు ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ తోచిన సహాయం చేసి నూతన ఆలయాన్ని నిర్మించుకుందామని జిన్నారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నాకు కూడా అవకాశం ఇచ్చిన జిన్నారం గ్రామ ప్రజలకు నేను కూడా భాగస్వామిని అయినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి నరసింహారెడ్డి మాజీ వార్డ్ మెంబర్ లింగం బ్రహ్మేందర్ గౌడ్ మంద రమేష్ బండి శ్రీకాంత్ గౌడ్ బ్రహ్మేందర్ ముదిరాజ్ తోట నర్సింగరావు ఏర్పుల భాస్కర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు నినాదంతో చైతన్యం కల్పిస్తున్న

గోరెంట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 17) సూర్యాపేట:




దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర వద్ద మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు అనే సూచనలతో కూడిన ఫ్లెక్సీ ని ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే కరపత్రాలు, ఫ్లెక్సీలు, మైక్ సెట్ లతో సోమవారం వినూత్న రీతిలో సూర్యాపేట జిల్లా గోరెంట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాలు సేవించడం వలన రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి ప్రస్తుతం నెలకొందని వాటికి స్వస్తి చెప్పినట్లయితే ప్రతి ఒక్క ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని ఈ సందర్భంగా అన్నారు. మత్తు, హానికరమైన పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# మహిళలకు అండగా భరోసా కేంద్రాలు సూచనలు సలహాలు అందించాలి

రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం



రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ . సిసిసి నస్పూర్ పాత పోలీస్ స్టేషన్ భవనంలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,%ఎ%పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మంచిర్యాల జోన్ లో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు.వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు.అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ హైమ, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం విగ్రహాల ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 17



తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి శివాలయం దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం తెల్లాపూర్ లో నూతనంగా నిర్మించిన బీరప్ప మల్లన్న స్వామి దేవాలయాల్లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని అన్నారు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు విరాళంగా అందించామని తెలిపారు దేవాలయాలతో పాటు మసీదులు చర్చిలను సైతం నిర్మించామని గుర్తు చేశారు భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలు సంపూర్ణ సహకార అందిస్తామని తెలిపారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సోమిరెడ్డి ఉమేష్ రవీందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ బుచ్చి రెడ్డి మల్లారెడ్డి రామ్మోహన్ రెడ్డి తాజా మాజీ కౌన్సెలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దుర్గమ్మ ఆలయానికి విరాళం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 17:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో దుర్గమ్మ గుడి వద్ద ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి 10,0000 అక్షరాల లక్ష రూపాయలు, విలువ రేకుల షెడ్డు పనులను ప్రారంభించారు గతంలో వారి తాత పబ్బ అంజయ్య గుప్తా దుర్గమ్మ గుడి నిర్మాణం ఈ హయాంలో తన సొంత నిధుల నుండి తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రేకుల షెడ్డు పనులు ప్రారంభించారు.తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రాజుపేట పద్మా వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య, సీనియర్ నాయకులు బాసంపల్లి రామ గౌడ్ వంజరి కొండల్,పోచ గౌడ్, కోవూరి వెంకటేష్, దొడ్ల అశోక్, ముయ్యడి సింహం, కమలయ్య గారి లక్ష్మీనారాయణ, పైనం యాదగిరి, వరగంటి రమేష్ గుప్తా, త్రినేష్ గౌడ్ ఖదీర్ సాయి,వజ్జ హరి,రేవంత్ తిరుపతి, నవీన్, పంభాల అజయ్, బాలు ముద్దగల దుర్గేష్,ముత్యాలు, బలరాం అంజి, పిఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామాంజనేయ సేవలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీతా మీడోస్లో నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం పదో వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి దేవాది దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి మరియు ఇతర మాజీ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంతోష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం దురదృష్టకరం

ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



సోమవారం మెదక్ పట్టణంలోని న్యూమార్కెట్ దగ్గరలోని కుమ్మరి సంతోష్ ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన పై మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు పూర్తిగా ఇల్లు దగ్ధం కావడం దురదృష్టకరం అని ఆయన పేర్కొన్నారు. సంతోష్ కుటుంబాన్నికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని స్పష్టం చేశారు.

# ఆర్యవైశ్య మహాసభలో మార్పు రావాలి

అమరవాది పోవాలి నినదిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమనర్సయ్య
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




హైదరాబాదులో జరిగిన ఆర్యవైశ్య అధ్యక్ష పోటీ నామినేషన్ కార్యక్రమంలో మిడిదొడ్డి శ్యాంసుందర్ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ బోగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతతో కలిసి సభలో ఆర్య వైశ్య మహాసభ లో మార్పు రావాలి అమరవాది పోవాలి అంటూ సోమవారం నినదించిన ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య



# మాంగ్ కులానికి న్యాయం చేయండి

మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త, క్రాంతి గురువు 'లహుజి సాళ్వే'144వ వర్ధంతి సందర్భంగా మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అతని ప్రతిమకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లహుజి సాళ్వేని ప్రతి ఒక్కరు ఆదర్శముగా తీసుకోని, వారి ఆశయాలు నెరవేర్చుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్ మాట్లాడుతూ మాంగ్ కులం వారికీ వెంటనే తహశీల్దార్ కార్యాలయం ద్వారా కులపత్రం జారీచేయాలని, మాంగ్ సమాజ్ అస్థిత్వానికి నష్టం వాటిల్లకుండా ప్రజలకు లాభం చేకూర్చేవిధంగా వర్గీకరణలో మాంగ్ కులానికి సరైనవిధంగా న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ హైదరాబాద్ కార్యవర్గం సభ్యులు కె.సుధాకర్ మాంగ్, ఎన్.రమాకాంత్ మాంగ్,ఎస్.దిలీప్ మాంగ్,కె.భానుదాస్ మాంగ్,ఉద్ధవ్ మాంగ్,ఎన్.నామ్ దేవ్ మాంగ్, మాంగ్ సమాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహించాలి.

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కోండేటీ శ్రీను
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఫిబ్రవరి: 17




హలియా. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ మహాసభ స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించడం.ఈ డివిజన్ మహాసభకు ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కోండేటీ శ్రీను హాజరై ప్రసంగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు.భారత విద్యార్థి పేడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి.భవిష్యత్లో. తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి.ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేకవిధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు .దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్ల ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి నల్గొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కరాచరణ తయారు చేయడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు.భవిష్యత్ లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరి కదిలింది బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రవి నాయక్ ,కోరె రమేష్ నల్లబెల్లి జగదీష్,బుడిగపాక వర్షత్, నవీన్ సాయి కార్తిక్ శివ చరణ్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

# బగలాముఖి ద్వితీయ వార్షిక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 17:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని గల ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న బగలాముఖి శక్తిపీఠం ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సోమవారం ఆలయ ప్రధాన పూజారి, అమ్మవారి ఉపాసకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, నిర్వహించారు. అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కెసిఆర్ ఫ్లెక్స్ లను చించొచ్చు కానీ ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు మాజీ మంత్రి
మొక్కలు నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి మాజీ ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ప్రసాదించాలని మళ్లీ రాజ్యాధికారం లోకి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరు అవునన్నా కాదన్నా ఇది అక్షర సత్యం అని తెలిపారు ఇప్పుడున్న ప్రభుత్వం కెసిఆర్ ఫోటో చూస్తేనే ప్రభుత్వానికి భయమేస్తుంది అందుకే కేసిఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించి వేస్తున్నారు కానీ ఫ్లెక్సీలను చించి వేయవచ్చు కానీ ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు అది గుర్తుపెట్టుకోవాలి అని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, దీప్లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాన గళ్ళ అనిత యాదగిరి పదవి విరమణ సన్మాన కార్యక్రమం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 17 ఫిబ్రవరి 2025





మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13వ డివిజన్ దాన గళ్ళ అనిత యాదగిరి పదవి విరమణ సన్మాన కార్యక్రమం రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ల వద్దా 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపు రాములు రాజీవ్ నగర్ కాలనీ అధ్యక్షులు రమేష్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం ధన గళ్ళ అనిత యాదగిరి మాట్లాడుతూ మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఇలానే ఉండాలని మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ మీకు సేవ చేయడానికి ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి మాట్లాడుతూ నిరుపేదనైన నేను నిత్యం ప్రజల ప్రేమాభిమానాలు పొందుతూ ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తూ పదవులేనప్పటి నుండి అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తూనే ఉన్నాను .ఈ సందర్భంగా 13 డివిజన్లోని అన్ని కాలనీలకు సిసి రోడ్లు మంచినీటి సౌకర్య లాంటి కార్యక్రమాలతో కాలనీకి ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరిగింది. ఇదంతా మీ అందరి సహకారాలతో ముందుకు వెళ్లడం జరిగింది ముందు ముందు మీ అందరి సహాయ సహకారాలు ఉంటే ఎన్నో మంచి పనులు మన కాలనీకి తీసుకొచ్చి అభివృద్ధి ఇంక ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఓనర్ అధ్యక్షులు చెప్పుల శ్రీధర్, సెక్రెటరీ అమరేందర్ మాట్లాడుతూ మాకు నీళ్ల సౌకర్యం కల్పించి నీళ్ల ఎద్దడి నుండి కాపాడారు. ఎల్లవేళలా మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిత్యం మీ వెంటనే మేము ఉంటామని అన్నారుఇంకా ఈ కార్యక్రమంలో గౌతంనగర్ అధ్యక్షులు సారయ్య జనరల్ సెక్రెటరీ ముత్యాలు సలహాదారు గఫూర్ దేవేందర్ నగర్ ఫేస్ టు జనరల్ సెక్రెటరీ కోరం నాగభూషణం, కోశాధికారి మల్లెపాక శంకర్, భాస్కర లాతో పాటు అంబేద్కర్ నగర్ కాలనీ నుండి రహీం ,కళ్యాణ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# రామకృష్ణాపూర్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బి ఆర్ ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా





రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమన్నారు.తెలంగాణ ప్రజలది, కేసీఆర్ది తల్లీబిడ్డల సంబంధమన్నారు. "1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏళ్లు. అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడు కేసీఆర్. వేల గంటలపాటు మేధోమథనం చేసిన తర్వాత తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.తెలంగాణ కోసం అన్ని పదవులను త్యాగం చేసిన మహానాయకుడు.తెలంగాణ వచ్చిందంటే కెసిఆర్ మొండిపట్టుదలే కారణం. తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అని ఆమరణ నిరాహార దీక్షకు దిగారు.కేసీఆర్ దీక్ష చేపట్టడంతో కేంద్రం కూడా దిగొచ్చింది.తెలంగాణను ప్రకటించింది.మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య ,రేవెల్లి ఓదేలు,అనిల్ రావు,జిలకర మహేష్,గడ్డం రాజు,జక్కనబోయిన కుమార్, ఆశాల రాజన్న, రాజు, లక్ష్మారెడ్డి,జింజుపల్లి శశి,చంద్రమౌళి,సది,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,చంద్ర కిరణ్,గోనే రాజేందర్,పిల్లి సతీష్,సాంబార్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంగడ్డపై.....కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఘనంగా తెలంగాణ జాతి పిత...కేసీఆర్ జన్మ్మదిన వేడుకలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):



మాజీ మంత్రి మాహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ అధ్యక్షతన, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్,వైస్ చైర్మన్ దేవరంపల్లి.వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్ర ప్రదాత.. బంగారు తెలంగాణ నిర్మాత.. జన హృదయ నేత... తెలంగాణ జాతి పిత... కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పులమలవేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మహేశ్వరం సి.హెచ్.సి గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటి,రోగులకు పండ్లు పంపిణీ చేశారు.. కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# నవ నవతి మహెూత్సవ కార్యక్రమంలో

కవి, రచయిత పోతు గంటి వీరాచారికి ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 17) సూర్యాపేట:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం,ఇర వెండి గ్రామం నివాసి మానవతావాది, నిస్వార్ధ సేవకుడు,సంపన్న వర్గాల కు అండగా నిలుస్తూ గ్రామ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన రాజనీతిజ్ఞుడుగా నిజాయితీకి నిలువు దర్పణంలా, ఇచ్చిన మాట తప్పని దన కర్ణుడిగా పేరుగాంచిన తాళ్ళూరి పంచాక్షరయ్య 93 వ జన్మదిన వేడుకను నవ నవతీ కార్యక్రమం లో చిగురుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సహజ కవి పంచాక్షరయ్య జీవన ప్రస్తావన ప్రత్యేక సంచికను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించిన కార్యక్రమంలో మండలి బుద్ధ ప్రసాద్,ఎమ్మెల్సీ తాత మధు,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, వందేమాతరం శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నా కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, కవిరత్న డా.పోతుగంటి వీరాచారిని, నగదు బహుమతి తోపాటు శాలువా మెమోటోతో ఘనంగా తానా మాజీ అధ్యక్షులుతాళ్ళూరి జయశేఖర్, రాధాకృష్ణ,రాజాశ్రీకృష్ణ, బలరాం చౌదరి,డా.గొట్టిపాటి అనిత రాణి,కుటుంబ సభ్యులు వీరాచారి తోపాటు 100 మంది కవులను సత్కరించారు. వీరాచారి మాట్లాడుతూ ఇంతటి మహెూత్తర కార్యక్రమంలో పాల్గొనుటకు అవకాశం కల్పించిన శ్రీమతి చిట్టే లలిత, తాతోలు దుర్గాచారి కి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరాచారిని పలువురు సామాజిక, సాహిత్య వేత్తలు అభినందించారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో సోమవారం గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి పాల్గొని ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరేసిన ధీశాలి.. ప్రజల కోసం పోరుగళమై గర్జించే బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జన్నూతల సుధీర్ రెడ్డి,నల్ల మైసయ్య,వంగ సతీష్,నల్ల స్వామి,మారబోయిన కొమురయ్య,లింగమూర్తి,మైనార్టీ నాయకులు ఎండి అజామ్,ఎండి రియాజ్,ఎండి అక్బర్,ఎండి ఇమ్రాన్,మాజీ వార్డ్ సభ్యులు జగ్గం అశోక్,మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్,మండల్ సోషల్ మీడియా నల్ల విజయ్,మారబోయిన శేఖర్,ఎదునూరి నరేష్,నల్ల సుధీర్,దామెర లక్ష్మణ్,దామరుప్పుల దశరథ,ఆరేపల్లి విల్సన్,నల్ల ఇసాక్,నల్ల నరసయ్య ,కోయడ శివ,నల్ల కమలాకర్,మధు తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్ విద్యార్థుల కుంగ్ ఫు విజయం రాష్ట్రానికి గర్వకారణం

ప్రజా గొంతుక,/షాద్ నగర్



24వ నేషనల్ కరాటే అండ్ కుంగ్ ఫు ఓపెన్ ఛాంపియన్‌షిప్ – 2025 పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్స్, సర్టిఫికేట్లు, కప్‌లు గెలుచుకున్నారు.ఈ పోటీల్లో పృథ్వి అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నాడు.అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.కుంగ్ ఫు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ సమాజానికి ఎంతో అవసరం,చిన్న పిల్లలపై అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆత్మరక్షణ కీలకంఆడపిల్లలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శరీర ధృడత్వం, మేధస్సు తీక్షణత పెరుగుతుంది"ప్రతి ఒక్కరూ స్వీయరక్షణ విద్యలను అభ్యసించాలని సూచించారు."షాద్‌నగర్‌కు అంతర్జాతీయ గుర్తింపు:ఈ విజయంతో షాద్‌నగర్ మరోసారి క్రీడా రంగంలో తమ స్థాయిని చాటుకుంది. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని విద్యార్థులు మెరుగైన ప్రదర్శన చేయాలని మాస్టర్స్ ఆకాంక్షించారూ.

# జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గృహప్రవేశంలో పాల్గొన్న తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



గద్వాల్, ఫిబ్రవరి 17: జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రత్యేకంగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, "ఇంటి నిర్మాణం అనేది ఒక్క వ్యక్తికి మాత్రమే కాదు, కుటుంబ సమస్తికి ఒక మధురమైన అనుభూతి. నూతన గృహంలో శాంతి, సంతోషం సదా నెలకొనాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, స్థానిక పెద్దలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.


# దూళికట్ట లో డి ఆర్ డి ఓ

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో డి ఆర్ డి ఓ సందర్శించి శ్రీనిధి సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని పిండి గిర్ని కిరాణా షాపుల కు తీసుకున్న శ్రీనిధి రుణాలు సరైన సమయంలో చెల్లించాలని అన్నారు మహిళా శక్తి కార్యక్రమాల కింద మహిళా సంఘం లో ఉన్న ప్రతి సభ్యురాలు కు లక్ష నుండి 5 లక్షల రూపాయల వరకు రుణం సాయం అందిస్తామని మరియు ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా రెగ్యులర్గా పొదుపు అప్పులను సక్రమంగా చెల్లించుకోవాలని ప్రతి ఒక్క మహిళ కొత్త కార్యక్రమాలు చేసి వారి కుటుంబానికి ఆసరా ఉండాలని సందర్శించిన మహిళలతోనే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సమైక్య అధ్యక్ష కార్యదర్శులు మరియు సీసీలు శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ పాల్గొన్నారు.

# మియాపూర్ లో సీసీ రోడ్లు, వరద కాలువ నిర్మాణానికి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 17 (ప్రజాగొంతుక): మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో దాదాపు యూజీడీ, మంచినీటి పైపులైన్ పనులతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పాటుపడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్, జయప్రకాష్ నారాయణ నగర్, టి ఎన్ నగర్ కాలనీలలో రూ. 5 కోట్ల 60 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్తాపనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు,కాంట్రాకటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం అర్చకులకు, సిబ్బందికి వసతి గృహం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 17 (ప్రజాగొంతుక):

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం ,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడి సాయి బాబా దేవాలయం ప్రాంగణములో అర్చకులకు ,సిబ్బందికి వసతి గృహ సముదాయం ,అన్న దాన ప్రసాద వితరణ కొరకు స్టోర్ రూమ్ కొరకు నూతనంగా నిర్మించిన వసతి గృహ సముదాయాన్ని సోమవారం పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏసి ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేవాలయం ప్రాంగణంలో అర్చకుల కోసం సిబ్బంది కోసం వసతి గృహం నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం , వసతి గృహాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో కి తీసుకురావడం జరిగిందని అన్నారు.ఆలయ అభివృద్ధి లో నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి, యాదయ్య, వెంగల్ రెడ్డి,వెంకట రామి రెడ్డి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.





# వివాహ నిశ్చయతాంబూల శుభకార్యానికి హాజరైన జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు.

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగుడెం గ్రామంలో పందిటి వీరయ్య-విజయమ్మ దంపతుల కుమారుడు వివాహ నిశ్చయ తాంబూల శుభకార్యానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు హాజరై నూతన వధూవరులను వెంకటేష్ కావ్య లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ నాయకుడు నంబూరి నరేష్ బోయిన పిచ్చయ్య గాలం వీరబాబు పందిటి ప్రభాకర్ కాలంగి జగదీష్ దేగల నాగరాజు కాలింగి రాజీవ్ గాంధీ వెన్నబోయిన వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాగూడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 17 (ప్రజాగొంతుక): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో అంగన్వాడి కేంద్రంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం కేసీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, దార్గుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, జగదీశ్,డాక్టర్ సుదర్శన్, నారాయణ, రమేష్ గౌడ్,బిక్షపతి, యాదగిరి, నరేష్ సింగ్,మధు,పరమేష్,అలీం, ఖాదర్ ఖాన్, మక్ బూల్, బాలమణి,మాధవి,తాహెర్, బురాన్,సయ్యద్ అజీజ్, అబ్దుల్ అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సర్వే నం 159 లో అక్రమంగా వెలసిన గుడిసెలను తొలగించిన హెచ్ఎండీఏ అధికారులు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 17 (ప్రజాగొంతుక):



మియాపూర్ బొల్లారం రోడ్డులో హెచ్ఎండీఏ అధికారులు కొరడా ఝులిపించారు. సర్వే నం 159 హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న 445 గజాల స్థలంలో అక్రమంగా వెలిసిన సుమారు 10 గుడిసెలను జేసీబీ సాయంతో నేల మట్టం చేశారు. మియాపూర్ బొల్లారం రోడ్డు బస్ బాడీ ఎదురుగా సర్వే నం 159 లో హెచ్ఎండీఏ ఆధీనంలో 445 గజాల స్థలం ఉంది. అయితే సదరు స్థలాన్ని ఖాళీ చేయాలని గుడిసె వాసులకు 2 నెలల కిందట నోటీసులు జారీ చేశారు. అయితే ఆ స్థలాన్ని ఎంతకి ఖాళీచేయక పోవడంతో సోమవారం హెచ్ఎండీఏ ఎంఆర్ఓ దివ్యారెడ్డి సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకొని మియాపూర్ పోలీసుల బందోబస్తు మధ్య గుడిసెలను తొలగించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ సంతోష్ రెడ్డి, అధికారులు బాబా హుడా పోలీసులు, మియాపూర్ యస్ ఐ మాణిక్యం, పోలీసులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాను వెంటనే ఆపండి. ఎస్ డి ఎల్ విజయ్ దళపతి

నేలకొండపల్లి గ్రీవెన్స్ డే లో ఎమ్మార్వో కి వినత పత్రం

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



నేలకొండపల్లి మండలం చెన్నారం, సుద్దేపల్లి, రామచంద్రపురం, పైనంపల్లి గ్రామాల పరివాహక ప్రాంతాల నుండి వెళుతున్న పాలేరు ఎటి కాలువలో అక్రమంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా యథేచ్ఛంగా ఇసుక మాఫియా డాన్ లు ఇసుకను తరలించుకుని వెళ్తున్నారని ఇది వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల ఆఫీసులో జరిగిన గ్రీవెన్స్ లో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎస్ డి ఎల్ విజయ్ దళపతి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఇలా ఇసుకను తరలిస్తున్న అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నట్టు కనపడుతుందని. కళ్ళ ముందు భారీ ఎత్తున ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్న చూస్తూ ఉండి పోతున్నారని. అధికార యంత్రాంగం మత్తులో ఉండటం వలన ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రాకుండా పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇసుకను అక్రమంగా తరలించుకుని వెళితే కఠినమైన చర్యలు ఉంటాయని చెప్పిన మరోపక్కఇసుక మాఫియా దారులు ఇసుకను యథేచ్ఛంగా ఇసుకను తరలించుకొని వెళ్తున్నారు. పర్మిషన్ లేకుండా ఇసుకను అక్రమంగా తీసుకెళ్తున్న ఇసుక మాఫియాదారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆదాయాన్ని కాపాడాలని ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎస్ డి ఎల్. విజయ్ దళపతి కోరారు

# షాద్‌నగర్‌లో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు ఘనస్వాగతం

ప్రజా గొంతుక /షాద్‌నగర్, ఫిబ్రవరి 17:



షాద్‌నగర్ నియోజకవర్గానికి విచ్చేసిన పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ ని స్థానిక నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీకే అరుణ గమాట్లాడుతూ, "తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను. ఎప్పుడైనా షాద్‌నగర్ ప్రజలకు అందుబాటులో ఉంటాను" అని హామీ ఇచ్చారు. ఆమె తన ప్రసంగంలో "ఎన్నికల సమయంలో పార్టీల మధ్య పోటీ సహజమే, కానీ ప్రజల భవిష్యత్తు కోసం అందరం కలిసి పనిచేయాలి" అని పేర్కొన్నారు. "నా పార్లమెంట్ పరిధిలోని అన్ని ఎమ్మెల్యేలకు సమానంగా సహాయ సహకారాలు అందిస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ఎలిగేడు





ఎలిగేడు మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో గారి చిరస్మరణీయమని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశం లో మొదటి స్థానంలో నీలిపారు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన కేసీఆర్ అందించారు కార్యకర్తలకు ఏ అపత వచ్చిన పార్టీ అండగా ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మోహన్ రావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బింగి రాజు బి ఆర్ ఎస్ నాయకులు వినోద్ బి ఆర్ ఎస్ నాయకులు మామిడిపల్లి బాపయ్య ,శీను బోయిని సతీష్, కుమార్ నాతారి పోచాలు, కొండయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కారణజన్ముడు కేసీఆర్...

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన మురళీధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్):




తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన కేశంపేట మండల్ నాయకులు. మండల అధ్యక్షుడి మురళిదర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసి వైస్ ఛైర్మెన్ లక్ష్మి నారాయణ గౌడ్ నాయకులూ భూపాల్ రెడ్డి మండల్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ గౌడ్ జమాల్ ఖాన్ జగన్ రెడ్డి గణేష్ గౌడ్ మాజీ సర్పంచ్లు వెంకటయ్య నవీన్ కుమార్ శ్రీనివాస్ సీనియర్ నాయకులూ యాదయ్య గౌడ్ కుమార్ గౌడ్, సాజిద్ వెంకటేష్, నరేష్ యాదవ్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నవదంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి17, కొండమల్లెపల్లి




శ్రీ పంది పెద్ద సాయి గార్ల కుమారుడు గోపి చంద్ వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లెపల్లి... చింతకుంట్ల గ్రామం లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు వారితో మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ వస్కుల శ్రీను శవ్వమధర్, నుంబర్ బుచ్చయ్య, వస్కులు శ్రీను, మాలాగోని అంజి, కొప్పోలు శివ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం. జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

## ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి17, కొండమల్లేపల్లి




కొండమల్లేపల్లి.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ 7వ డివిజన్ మహాసభ స్థానిక శ్రీ క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం.ఈ డివిజన్ మహాసభకు ముఖ్యఅతిథిగా .ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షడు ఆకారపు నరేష్ .గారు హాజరై ప్రసంగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు.భారత విద్యార్థి పేడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి.భవిష్యత్లో. తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి.ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు . దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్ల ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి దేవరకొండ డివిజన్ విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కరాచరణ తయారు చేయడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. భవిష్యత్ లో దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులందరి బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది. అనంతరం నూతన ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా జల్లెల ఇద్ది రాములు, బుడిగ వెంకటేష్ తో పాటు 17 మందిని ఏకగ్రీవంగా కమిటీని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ దేవరకొండ డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు జల్లెల ఇద్ది రాములు బుడిగ వెంకటేష్ పొట్ల రాకేష్ కొండే పోగు నతానియల్ జై చరణ్ యోగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులైన వృద్ధులకు ఆశ్రయం కల్పించాలి


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి: 17

నల్లగొండ జిల్లా అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మైల నరసింహ 75 సంవత్సరాల వయోవృద్ధుడు నల్లగొండ పట్టణంలో భిక్షాటన చేస్తూ కనిపించడంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖను సంప్రదించడంతో జిల్లా సంక్షేమ అధికారిని కేవీ కృష్ణవేణి యొక్క ఆదేశాల మేరకు అక్కడికి చేరుకొని మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి ఆ వయోవృద్ధుడి వివరాలు,సమాచారము అతనికి కావలసిన సహాయం కనుక్కొని టూటౌన్ పోలీసుల సహకారంతో సేవా చారిటబుల్ ట్రస్ట్ చందనపల్లి నందు ఆశ్రయం కల్పించడం జరిగింది. సేవా భారతి కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్, గణేష్, ఎలేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణమలిదశ ఉద్యమంలో..... అమరుడు సిగిరిపురం యాదయ్య జోహార్ సిగిరిపురం యాదయ్య నేడు జన్మదిన సందర్భంగా ఘన నివాళి తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన సిగిరిపురం యాదయ్య తెలంగాణ అమరుడు సిగిరిపురం యాదయ్య జన్మదిన సందర్భంగా.... ఘన నివాళి గ్రామ ప్రజలందరి తరఫున తెలియజేస్తున్నానులియాదయ్య నీకు వందనం! అభివందనం!పోరాటాల పురుటి నుండి పుట్టిన బిడ్డడు....యాదయ్య అనారోగ్యం తోనో.... కుటుంబ సమస్యతోనో... సమాజానికి అక్కరకు రాని సమస్యతోనో....మార్కండేయ పుత్రుడు మన పద్మశాలి ముద్దుబిడ్డ మరణించలేదు.భారత దేశ స్వతంత్రోధ్యమంలో... ఎందరో మహానుభావులు పోరాడి మరణించిన.... 1969 లో తొలిదశ ,2010 లో ఉధృతమైన మలిదశ ఉద్యమంలో వందలాది మంది పోరాడి అత్మర్పణ చేసుకున్నారు. అందులో అంతకు మించిన త్యాగం చేశాడు యాదయ్య.2010 సంవత్సరంలో ఓయూ విద్యార్థులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం పిలుపు మేరకు ఓయూ ఎన్ సిసి గేటు దగ్గర పోలీస్ బలగాలు మొహరించి ముళ్లసంకెళ్లతో అడ్డగించి, లాఠి చార్జ్ చేస్తూ విద్యార్థులను చెదరగొడుతుండగా "జై తెలంగాణ" అను నినాదాలు చేస్తూ పోలీసుల వైపు పెట్రోలు క్యాన్ తో పరుగెత్తి తన ఒంటిపై పోసుకొని నిప్పటించుకొని మండుతున్న అగ్నిగోళంలో అహుతి అవుతున్న.... అమ్మా - నాన్నా అని కాకుండా జై తెలంగాణ అంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు తన ప్రాణాన్ని అంకితం చేసిన వీరుడు మరో సర్దార్ సిరిపురం యాదయ్య.

## బంజారా సమాజానికి సద్గురువు'సంత్ సేవాలాల్ మహారాజ్'

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)**



శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి ఉత్సవం ,మహాభోగ్ భండారో కార్యక్రమం సోమవారం ఉదయం మెదక్ పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గోని బంజారా సంప్రదా యాల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జీవితం మనందరికీ ఆదర్శ ప్రాయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జయంతి నిర్వహణకు గతంలో కంటే అత్యధిక నిధులు కేటాయించడం.సేవా లాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వ హించడం సంతోషంగా ఉందన్నారు. సమాజం కోసం సమాజ హితం కోసం ఆదర్శవంతమైన జీవితం గడిపిన సంత్ సేవాలాల్ మహారాజ్ వారి సేవలను కొనియాడారు. బంజారా సాంస్కృతి సాంప్రదాయాల నృత్యాలు అలరించాయని బంజారా సంస్కృతి సాంప్రదాయాలు పది కాలాలపాటు పదిలంగా ఉంచుకోవాలని , బంజారా జాతికి చెందిన ఎంతోమంది ఉద్యోగులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారంటే దీని వెనుక వారి కృషి పట్టుదలఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్సీ డివో శశికళ సంబంధిత బంజారా గిరిజన సంఘం నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ బ్రాంచ్ కెనాల్ నీటిని విడుదల చేయాలి

మొక్కజోన్న పంటలను రక్షించాలిప్రజావాణిలో వామపక్ష నాయకుల వినతి

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్




బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు నిరంతరం నీటిని విడుదల చేసి మొక్కజొన్న పంటలను రక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రజావాణి ప్రత్యేక అధికారులను కోరుతూ వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొక్కజొన్న పంటలు నీటి ఎద్దడితో వాడిపోతున్నాయని, ఇప్పటికే కంకిదశలో ఉన్నందున దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు అందక పంటలు ఎండిపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కౌలు రైతులు అప్పుల పాలయ్యారని మొక్కజోన్నసాగు కూడా దెబ్బతింటే మరింత కష్టాల్లోకి వెళ్తారని అన్నారు. ఇప్పటికైనా వారబంధిని ఎత్తివేసి నిరంతరం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పనన్ నాయకులు గుంపుల జయరాజు రైతు నాయకులు అంగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నియామకమైన పోలీస్ సిబ్బంది యొక్క రెండవ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)**





సోమవారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నియామకమైన పోలీస్ సిబ్బంది యొక్క రెండో బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ హాజరయ్యారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, డి. ఉదయ్ కుమార్ రెడ్డి %ఖ్రూ% మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల లో పోలీస్ డిపార్ట్మెంట్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని అని అన్నారు.ప్రతి ఒక్కరూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు.జిల్లాలో పగటి సమయంలో మరియు రాత్రి సమయంలో జరిగిన దొంగతనాల్లో పోయిన డబ్బు కంటే కూడా ఆన్లైన్ మోసాల వలన పోగొట్టుకున్న డబ్బే ఎక్కువ అని ఈ సందర్భంగా తెలియజేశారు. పాత నేరస్తులపైన నిఘా పెట్టి ఉండవలెనని సూచించారు. ప్రతి ఒక్కరూ సరైన సాక్షాలను పొందుపరిచి కనెక్షన్ పర్సంటేజ్ ను పెంచాలని సూచించారు. ప్రివెన్షన్ ఆఫ్ క్రైమ్ అండ్ డిటెక్షన్ ఆఫ్ క్రైమ్ గురించి నూతన సిబ్బందికి కీలక సూచనలు చేశారు. సీసీ కెమెరా యొక్క ఉపయోగాలను మరియు క్రైమ్ డిటెక్షన్ లో సీసీ కెమెరాల పాత్ర గురించి వివరించారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్య అభ్యసించిన వారే కాబట్టి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి నేర రహిత జిల్లాగా మార్చాలని అని అన్నారు.ఫైనాన్సియల్ మేనేజ్మెంట్ గురించి మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్,మధుసూదన్ గౌడ్,%జజుచీూ% అనిల్ మరియు సిద్దు అమర్నాథ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీకి రాహుల్ గాంధీ పై మాట్లాడే హక్కు లేదు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ కులం పై చేసిన వ్యాఖ్యలపై ప్రతిగా బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటంటూ మండి పడుతున్నారు.ఆదివారం బీజేపీ కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాహుల్ గాంధీ తల్లి, తండ్రీ ఒకరు క్రిస్టియన్, మరొకరు ముస్లిం అయితే ప్రస్తుతం ఆయనది ఏ కులం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే బీజేపీ నాయకుల మాటలను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాహుల్ గాంధీ గురించే మాట్లాడే హక్కు బీజేపీ వారికి లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.దేశ ప్రజలు అంతా రాహుల్ దృష్టిలో, కాంగ్రెస్ దృష్టిలో ఒకటే అని, మత ప్రాతిపదికన ప్రజలను కాంగ్రెస్ విడదీసి చూడదని అన్నారు. ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీలను మోసం చేస్తున్న బీజేపీ నాయకులకు.. బీసీల హక్కులు ఎందుకు గుర్తు రావడం లేదన్నారు. విషరాజకీయాలు చేస్తున్న బిజేపీకి హిందువుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు.కులగణనపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని.. దేశవ్యాప్త కులగణన విషయాన్ని పక్కదారి పట్టించేందుకే రాహుల్ గాంధీ మతం తెర మీదకి తీసుకు వస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి ఫిబ్రవరి 17:-

చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ మలి ఉద్యమ దశలో 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, దశాబ్ద కాలంగా ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిన మహా మేధావి తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం తాను చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి రైతుల గుండెల్లో తనకంటూ ముద్ర వేసుకున్న మన కేసీఆర్ ను కొని ఆడిన మాజీ జెడ్పిటిసి కెసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కురుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, తిరుపాలు, ఈశ్వర్ రెడ్డి, వెంకటస్వామి, పాండయ్య, కురుమయ్య, స్వాములు, రాజు, శివారెడ్డి, మేకల కృష్ణ వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువ నాయకులు పాల్గొన్నారు




## శివమాల పవిత్రమైనది

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చాపల గూడెం గ్రామంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివమాల పవిత్రమైనదని అన్నారు. శివ భక్తులు ఈ మాలధారణను భక్తి శ్రద్దలతో పవిత్రంగా భావించాలని అన్నారు.ఈ పూజ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్,చాపల గూడెం గ్రామ బిజెపి అధ్యక్షులు కుమ్మరి గోపాల్,గండి సిద్దయ్య, గండి గోపాల్,కొండ ఆంజనేయులు, పేర్కంపల్లి బాలయ్య,కుమ్మరి బాలరాజ్,గండి శ్రీను,గాదె శీను,నీరటి అంజయ్య,కోమటి సత్యం,బురకొండ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.







# కల్వకుంట్ల చంద్రశేఖరావు - కథానాయకుడు (తెలంగాణ):

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

నాలుగు కోట్ల ప్రజల
ఆత్మగౌరవానికై
అంచలంచలుగా
ఆప సోపాన పద్ద
ఆత్మీయులేందరో
ఆయువ్వును వదిలిన
అమరవీరులందరో
అంతఃకరణ శుద్ధతో
మోగిన రణాలెన్నో
పాడిన పాటలెన్నో
గర్జించిన గలాలెన్నో
కలంతో కవి కట్టిన
బావలెన్నో భాషలెన్నో
బాధించిన గుండెలెన్నో
బాల్యమంతా భావితరాల
బాగుకై శ్రమించిన
విద్యార్థి నాయకులు ఎందరో
సమాజం అంతరాలపై
సమస్యలపై సమస్తము
పాటుపడే సంఘసంస్కరణలు
ఎందరో మేధావులు ఎందరో
శ్రామిక నాయకుల ఎందరో
సమస్త ప్రజానికమంతా
సాగిస్తున్న మోగిస్తున్న
నగారా పై నాణ్యమైన దక్షతతో
పట్టు బిగించిన
పట్టుదల సాహసంతో
పరాజయం పొందని
మాటల మాంత్రికుడు
ఉద్యమ దిక్సూచి
నిండైన ధీరత్వ%శీ
% శత్రుత్వ పోకడలపై
ఏనుగంత బలశాలి
ఉద్యమ ఎత్తు పల్లాలపై
ఊహకందని సంస్కారి
దేశ నాయకులను
ఒప్పించటంలో
దారుడమైన వక్త
పార్లమెంట్ పరితపించేలా
పడిన పాట్లెన్నో
పోగుచేసిన విలువలెన్నో
స్తంభింప చేసిన సంస్థలెన్నో
సాటి లేని ఉద్యమ
పంతాలెన్నో
సగౌరవంగా చాటి చెప్పిన
చరిత్రలెన్నో
ప్రజానీకానికి ఫలితాలపై
విడమర్చిన ముడులెన్నో
మొక్కవోని మొండితనం
మార్పుల చేర్పులపై
అణువణువునా
అస్తిత్వం అంతరాలపై
అనునిత్యం మోసిన
రాసిన రాతలు ఎన్నో
రాయబడని చరిత్రను
రంజింప చేసేలా
రాటుదేలిన ఉద్యమ
నాయకుల పరిశ్రమ
చింతమడక గ్రామాన
చరిత్ర నివ్వరపోయేలా
బక్క పల్చని
బలమైన మేధావి
ఉద్యమ కథానాయకుడు
కల్వకుంట్ల చంద్రశేఖర రావు
నిండైన చంద్రుని తీరులా
జనించిన
జననాయకునికి
జన్మదిన శుభాకాంక్షలు!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# త్రివేణి విద్యా సంస్థలకు చాత్రలయ పురస్కారం (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్)

**ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం**



విద్యారంగంలో చేస్తున్న కృషికి గర్వ కారణంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు త్రివేణి విద్యా సంస్థకు ఛాత్రలయ పురస్కార్ (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్) అవార్డును అందించారు. లలిత కళా తోరణం, హైదరాబాద్ లో నిన్న హట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో గౌరవ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు మరియు సినీనటులు శ్రీ రావు రమేష్ గారి చేతుల మీదుగా ఈ అవార్డు ను విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్ష లో ఖమ్మం త్రివేణి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న లోచన్ డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ మరియు 10వ తరగతి చదువుతున్న జోషిక డిస్ట్రిక్ట్ రెండవ ర్యాంక్ సాధించి బహుమతులను స్వీకరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ త్రివేణి కీర్తి ప్రతిష్టలను నలు దిక్కులా వ్యాపించేలా చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ గారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 19న జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం

భువనగిరి ఫిబ్రవరి 17 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 19 బుధవారం నాడు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ సమావేశం ఉన్నందున రాష్ట్ర జిల్లా మండల్ జేఏసీ ముఖ్యులు హాజరు కావాలని అదేవిధంగా ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం సమావేశంలో కార్యచరణ తీర్మానం చేస్తామన్నారు

# సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు వినియోగించుకోవాలి.

రైతు అవగాహన సదస్సులో బ్యాంక్ మేనేజర్ కిషన్ పిలుపు.
ప్రజా గొంతుక (పాపన్నపేట, ఫిబ్రవరి 17)



జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో రైతులకు అన్ని రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆ బ్యాంక్ మేనేజర్ కిషన్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని చికోడ్ గ్రామంలో రైతులకు, బ్యాంక్ కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంక్ లో పౌల్ట్రీ, డైరీ ,షిప్, రైతు నేస్తం, హౌసింగ్, విద్య ల్యాండ్ డెవలప్మెంట్ తదితర పథకాలకు రుణాలు అందజేస్తామని వెల్లడించారు. డిసిసిబి బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తే అన్ని బ్యాంకుల కన్నా వడ్డీ అధికంగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ఫోన్ పే, గూగుల్ పే, ఏటీఎం సౌకర్యాలు సైతం కల్పించినట్లు ఆయన వివరించారు. బంగారు ఆభరణాలకు తక్కువవడ్డీకి గోల్డ్ లోన్ సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధీర్ చంద్ర దేశ్ పాండే, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి తో పాటు రైతుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఒక్క బీరు తాగే ఖర్చుతో ముగ్గురికి కల్లు

సోషల్ మీడియా లో ఈ ఫోటో తెగ వైరల్
కల్లు ఆరోగ్యం నికి మంచిదే ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):

తెలంగాణ లో మద్య%శీ% ధరలు భారీగా పెరుగడంతో సోషల్ మీడియా లో ఈ ఫోటో తెగ వైరల్అవుతోంది పై ఫోటో లో ఉన్నట్లు ఒక బీరు తాగే ఖర్చుతో దాదాపు ముగ్గురు వ్యక్తులు తాటి కల్లు,ఈత కల్లును తాగవచ్చును అంతే కాకుండా మద్యంతో పోల్చితే కల్లు ఆరోగ్యానికి మంచిదేనా అని నిపుణులు చెబుతున్నారు.అలాగే గీతకార్మికులకు కూడా చేయూతనిచ్చినట్లు అ వుతుందని నేటిజన్లు కామెంట్ పెడుతున్నారు




# కారణజన్ముడు కేసీఆర్...

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన మురళీధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్):
తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన కేశంపేట మండల్ నాయకులు. మండల అధ్యక్షుడి మురళిదర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసి వైస్ ఛైర్మెన్ లక్ష్మి నారాయణ గౌడ్ నాయకులూ భూపాల్ రెడ్డి మండల్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ గౌడ్ జమాల్ ఖాన్ జగన్ రెడ్డి గణేష్ గౌడ్ మాజీ సర్పంచ్లు వెంకటయ్య నవీన్ కుమార్ శ్రీనివాస్ సీనియర్ నాయకులూ యాదయ్య గౌడ్ కుమార్ గౌడ్, సాజిద్ వెంకటేష్, నరేష్ యాదవ్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందజేత

తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు



ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట,17)మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో శుభోదయం తెలుగు దినపత్రికలో పనిచేస్తున్న మన్నె రవీందర్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ కొంపల్లి రెనొవా ఆసుపత్రిలో చికిత్స పొందాడు.ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు ఆదివారం ఆయనని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాడు.రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రావు మాట్లాడారు..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంకై తన వంతు సహాయం అందించేందుకు కృషి చేస్తున్నానని వెల్లడించారు.ప్రజల పక్షాన పని చేసే టివైజెఎఫ్ జర్నలిస్టుల కోసం నిరంతరం పనిచేస్తుందని వెల్లడించారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అంజయ్య యాదవ్




ప్రజా గొంతుక /షాద్ నగర్ మాజీ శాసన సభ్యుడు అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 70వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించబడినాయి.జన్మదిన వేడుకల ముఖ్యాంశాలు.భారీ కేక్ కటింగ్ కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ శ్రేణులు అతిపెద్ద కేక్ను కట్ చేశారు. హరిత హారం కార్యక్రమం %-% పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.సేవా కార్యక్రమాలు %-% స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.అంజయ్య యాదవ్ కీలక వ్యాఖ్యలు:కేసీఆర్ నాయకత్వం: తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేస్తూ, రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన పోరాటం అపూర్వమని అన్నారు.సంక్షేమ పథకాలు: కేసీఆర్ హయాంలో తెలంగాణ సంక్షేమంలో నంబర్ వన్ స్థాయికి ఎదిగిందని, మిషన్ భగీరథ, రైతు బంధు, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ లాంటి పథకాలతో సామాన్యులకు మేలు జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితి: కేసీఆర్ లేని లోటు ప్రస్తుతం రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.రాబోయే ఎన్నికలు: బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్,నందిగామ జడ్పీటీసీ ఈట గణేష్,గిద్దంగుల శాఖ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్,ఉద్యమ నాయకురాలు గద్దం రాజ్యలక్ష్మి యాదవ్,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నరేందర్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్.మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు.బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుసంఘటనపై విశ్లేషకుల అభిప్రాయాలు.ఈ వేడుకలు కేసీఆర్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపాయి.బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి ప్రజాదరణ పొందవచ్చని అంచనాలుకేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు!





# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

ప్రజాగొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మించిన కారణ జన్ముడు కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏళ్ళ పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే దీక్షతో పాలన అందించారన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పాలన పై విసుగెత్తారని అన్నారు. మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని, ప్రజారంజక పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవంతో పాటు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పులిగిల్ల పూర్ణచందర్, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, ఎంపిటిసిల ఫోరం మండలం మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, కృష్ణంరాజు, ఈదులకంటి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపిటిసి వేణు, మూసిని రాజు, చందు ,వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనం గా కెసిఆర్ జన్మదిన వేడుకలు......

ప్రజా గొంతుక/మల్దకల్ మండలంమల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలు పెద్ద మధు ఆధ్వర్యంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్, జిల్లా నాయకులు బాస్ హనుమంతు నాయుడు, ఆదేశానుసారం కెసిఆర్ కు పాలాభిషేకం చేసి మొక్కులు



నాటి స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు పలకలు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం ఈ పెద్ద మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ఉప సర్పంచ్ వీరేష్ గౌడ్ మండల నాయకులు శేఖర్ నాయుడు, తిరుమలేష్, ముని, బుడుకోళ్ల నరసింహులు, మిడిగల్ దీన్నే తిమ్మప్ప, తుంగ గజ్జలన్న, హాసన్ భాష, డాక్టర్ మహేంద్ర గౌడ్, దాసప్ప, మునెప్ప, మల్లాపురం నరసింహులు, గౌరాన్న, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,చిన్న రామ చర్ల గ్రామానికి చెందిన పిన్నింటికావ్యశ్రీ రెడ్డి తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సునీతారావు చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా పిన్నింటికావ్యశ్రీ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన స్టేట్ కోఆర్డినేటర్ శ్రీమతి నీలం పద్మక్కకి ,జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బడికే ఇంద్ర కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామన్నారు మహిళల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు . ఈ నియమాకానికి సహకరించిన జన గామ డిసిసి అధ్యక్షులు కొమ్మురి ప్రతాపరెడ్డి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కొమ్మూరి కి ఆహ్వానం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, సిద్దేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి కొడవటూర్ సిద్దులగుట్ట దేవస్థానం చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది.



## హైదరాబాద్ నుండి సిద్దుల గుట్ట వరకు బస్ సర్వీసు ప్రారంభం

పవిత్ర పుణ్యక్షేత్రమైన సిద్దులగుట్ట దేవాలయానికి ప్రయాణం కోసం భక్తులు పడుతున్న



ఇబ్బంది గమనించిన బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి వెంటనే డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తెలియజేయగా జగద్గిరిగుట్ట డిపో మేనేజర్ తో మాట్లాడి హైదరాబాద్ నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్ సర్వీసు ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ , సిద్దుల గుట్ట డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల మహేందర్, మేకల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అంత్యక్రియలకు ఆర్థికసాయం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన బడకోలు రమేష్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అత్యక్రియల గాను 5000 ఐదువేల రూపాయలుఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్. ఆర్థిక సాయం అందించినందుకు గాను కోడూరు శివకుమార్ ని గ్రామస్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఉమ్మెత్తలా అనంతరెడ్డి, వంచ కిష్టారెడ్డి, పంచలింగారెడ్డి ,బడకోలు లింగారెడ్డి, ఉప్పల్ రెడ్డి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి ,మల్లారెడ్డి, మైపాల్ రెడ్డి ,క్రాంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు